# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
3-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 351

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# ఇజ్రాయిల్ దాడులు ఉధృతం

## లెబనాన్‌పై దాడిలో హిజ్బుల్ చీఫ్ మృతి

- సౌదీ వార్త 'అల్ హదత్' ధృవీకరణ
- ఇరాన్ ప్రతీకార దాడులు ముమ్మరం
- సౌదీలో అతిపెద్ద చమురుశుద్ధి కేంద్రంపై దాడి
- ఇజ్రాయిల్ దాడుల్లో 550 మంది మృతి
- ఇరాన్ అధికారిక మీడియా వెల్లడి
- పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు
- శంషాబాద్ నుంచి పలు విమానాల రద్దు

**లెబనాన్,(క్రైమ్ మిర్రర్):** పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ జ్వాలలు ఎగసిపడుతున్నాయి. లెబనాన్ లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ జరిపిన భీకరవైమానిక దాడుల్లో లెబనాన్ పార్లమెంట్‌లోని హెజ్‌బొల్లా బ్లాక్ అధిపతి మహ్మద్ రాడ్ మరణించారు. ఆయన మృతి చెందినట్లు సౌదీ అరేబియాకు



మిగతా 2లో



# రాహుల్‌ను ప్రధాని చేయడమే మన కర్తవ్యం


- అందుకోసం కలసికట్టుగా పనిచేద్దాం
- రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమం
- డిసిసి అధ్యక్షులు శిక్షణ శిబిరం ముగింపులో సిఎం రేవంత్

**వికారాబాద్,,(క్రైమ్ మిర్రర్):** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని తెలుగు రాష్ట్రాల

2లో

# ప్రజాభిప్రాయం మేరకు నడుచుకోవాలి

- ప్రభుత్వ సేవల్లో లోపం రాకుండా చూడాలి
- బాణాసంచా ప్రమాదంపై శివకాశికి వెళ్లి స్టడీ
- అధికారులకు సిఎం చంద్రబాబు సూచన




**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ సేవలపై ప్రజలు సంపూర్ణంగా సంతృప్తి చెందాల్సిందేనని,



## కాంగ్రెస్‌కు మళ్లీ

# కేజ్రీవాల్ గండం?

### ఢిల్లీ మద్యం కేసులో కోర్టు క్లీన్ చిట్.. ఇవ్వడంతో అమాంతం పెరిగిన కేజ్రీ ఇమేజ్



- మళ్లీ దేశ వ్యాప్త రాజకీయాల్లో కీలకమయ్యే చాన్స్
- వచ్చే ఏడాది గుజరాత్, గోవా, పంజాబ్ లో ఎన్నికలు
- గుజరాత్, గోవాలో ఆప్ పోటీ చేస్తే బీజేపీకి లాభం
- ఓట్లు చీలిపోయి..


> “ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు మద్యం పాలసీ కుంభకోణం కేసులో కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంతో ఆయన రాజకీయంగా మళ్లీ దూకుడు పెంచే అవకాశం కనిపిస్తోంది. అయితే కేజ్రీవాల్ రాజకీయంగా వేసే అడుగులు నేరుగా బీజేపికి వ్యతిరేకంగా ఉండనున్నందున.. అవి కాంగ్రెస్ అవకాశాలపై ప్రభావం చూపుతాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీ వ్యతిరేక ఓట్లను చీల్చి కాంగ్రెస్ కు గెలుపు దక్కకుండా చేస్తారన్న అంచనాలు అప్పుడే మొదలయ్యాయి.

**(క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో )**

“ అరవింద్ కేజ్రీవాల్.. ఢిల్లీలో 2013లో ఆప్ పార్టీ ప్రభుత్వాన్ని స్థాపించి అధికారం చేపట్టాక కాంగ్రెస్ మూలాలను అక్కడ నుంచి దాదాపుగా తుడిచేశారు. కాంగ్రెస్ కి మరోసారి ఢిల్లీలో రాజకీయంగా చోటు లేకుండా చేయగలిగారు. 2025 ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికల్లో ఆ కోపంతోనే కాంగ్రెస్ పార్టీ ఆప్ తో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగా పోటీ చేసింది. ఇలా ఓట్ల చీలిక సైతం బీజేపీకి రాజకీయ లాభం కలిగించిందన్న విశ్లేషణలూ ఉన్నాయి. మరో వైపు చూస్తే కేజ్రీవాల్ కూడా ఏమీ తక్కువ తినలేదంటారు. ఆయన వివిధ రాష్ట్రాలలో గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కి పోటీగా బరిలోకి



మిగతా 2లో



# నేడు చంద్రగ్రహణంతో యాదాద్రి ఆలయం మూసివేత

తిరుమలతో పాటు టిటిడి ఆలయాల మూత

మిగతా 2లో

# క్రీడాకారులకు ఆర్థిక సాయం

- ఇతర ప్రోత్సాహకాల అందచేత
- క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉన్నాం
- ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వం అండ
- మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష



## రాజ్యసభకు మరో

# రెండురోజులే గడువు

- వికాబాద్ సభలో రాజ్యసభ ప్రస్తావన
- సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపిక
- సంఘ్విని తమిళనాడునుంచి పంపాలని సూచన

**వికారాబాద్,(క్రైమ్ మిర్రర్):** రాజ్యసభ నామినేషన్లకు మరో రెండు రోజుల గడువే ఉంది, ఈ రెండు స్థానాలను

మిగతా 2లో



## బాన్సువాడ ఘటన

# దురదృష్టకరం

- హిందువులంతా ఐక్యంగా పోరాడాలి
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు
- ఖమ్మంలో పేదల ఇళ్లను కూల్చి రోడ్డున పడేశారు
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

**కామారెడ్డి,(క్రైమ్ మిర్రర్):** హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పెద్దలతో బేరసారాలు కుదుర్చుకుని వారి జోలికి వెళ్లడం లేదన్నారు.

మిగతా 2లో



# దుబాయ్ లో చిక్కుకుపోయిన తుమ్మల నాగేశ్వరరావు.. క్షేమంగా ఉన్నానని వెల్లడి

- దుబాయ్‌పై క్షిపణులు ప్రయోగించిన ఇరాన్
- దుబాయ్ విమానాశ్రయంలో రాకపోకలు బంద్
- బంధువుని పరామర్శించేందుకు దుబాయ్ వెళ్లిన తుమ్మల


మిగతా 2లో

## తెలుగు రాష్ట్రాలపై

# భానుడి ప్రతాపం..

- ఈసారి ఎండలు మామూలుగా ఉండవు!
- తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతాయన్న ఐఎండీ
- సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పుల ప్రభావం
- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 45 డిగ్రీలు దాటే అవకాశం
- తమిళనాడులోనూ మూడు నెలల పాటు ఎండల తీవ్రత

తెలుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఈ ఏడాది మార్చి నుంచి మే నెల వరకు (ఎంఏఎం సీజన్... మార్చి-ఏప్రిల్-మే)



మిగతా 2లో

# కాంగ్రెస్‌కు మళ్లీ కేజ్రీవాల్ గండం?

(మొదటి పేజీ తరువాయి)

దిగి ఓట్ల చీలిక తెచ్చి పరోక్షంగా బీజేపీకి లాభం చేకూర్చారన్నది అభిప్రాయం. ఇండియా కూటమికి ఆప్ దూరంగా ఉండడం కూడా ఈ అభిప్రాయానికి బలం చేకూర్చేదే. వాస్తవానికి 2022లో దేశంలో ఇండియా కూటమిని ఏర్పాటు చేసినపుడు కేజ్రీవాల్ చాలా కీలకంగా వ్యవహరించారు. ఆ సమయంలో ఆయన పెట్టిన ప్రతిపాదన ఒక్కటే. కాంగ్రెస్ లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయాలని, రాష్ట్రాలను ప్రాంతీయ పార్టీలకు వదిలేసి వారికి సహకరించాలని. ఆ విధంగా రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు పై చేయిగా ఉంటే జాతీయ స్థాయి ఎన్నికల్లో కాంగ్రెస్ పెద్దన్నగా ఉండాలని సూచనలు చేశారు. కానీ, కాంగ్రెస్ మాత్రం ప్రతీ ఎన్నికల్లోనూ పోటీ చేయడంతో ఆయన ఆగ్రహించి ఇండియా కూటమికి దూరం పాటించారని అంటారు.

**బీజేపీ నెత్తిన పాలు**

కేజ్రీవాల్ కి క్లీన్ చిట్ దక్కినందున ఆయన మళ్లీ రాజకీయంగా దూకుడు పెంచుతారని అంటున్నారు. అది కాస్తా బీజేపీ నెత్తిన పాలు పోసే విధంగా మారుతుందా అన్న చర్చ ఉంది. వచ్చే ఏడాది జరిగే గుజరాత్ గోవా, అలాగే పంజాబ్ వంటి రాష్ట్రాలలో ఆప్ తన బలాన్ని చూపిస్తుంది. ఆప్ ఒంటరిగానే పోటీ చేసే అవకాశం ఉంది. ఆయా చోట్ల కాంగ్రెస్ కూడా తన సత్తా చాటాలని చూస్తుంది. దాంతో ఈ రెండు పార్టీల మధ్యలో బీజేపీకి రాజకీయ లాభం



జరిగే అవకాశాలున్నాయని అంటున్నారు. అదే విధంగా ఉత్తరప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్ వంటి చోట్ల జరిగే ఎన్నికల్లో కూడా ఆప్ ఒంటరిగా పోటీ చేస్తే కనుక ఇండియా కూటమికి అది ఇబ్బందిగా మారుతుంది అని అంటున్నారు.

**దేశ వ్యాప్తంగా ప్రభావం..**

కేజ్రీవాల్ డైనమిక్ లీడర్ గా ఉన్నారు. ఆయన ఇండియా కూటమి నాయకత్వ కూర్పును కూడా ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ తప్పుకొని మిత్రపక్షాలకు అక్కడ చాన్స్ ఉండాలని ఆశిస్తున్నారు. ఆయనకు కూడా జాతీయ రాజకీయాల్లో రాణించాలని బలమైన కోరిక ఉంది. ఇపుడు ఎటూ ఆయన ఢిల్లీ ఎన్నికల్లో ఓటమి పాలు అయ్యారు కాబట్టి జాతీయ రాజకీయాల మీద ఫోకస్ పెడతారని అంటున్నారు. అంతే కాదు ఆయన దేశమంతా తిరిగి తన పార్టీని పటిష్టం చేయడంతో పాటు వివిధ రాష్ట్రాలలో జరిగే ఎన్నికల్లో ఆప్ ని నిలబెట్టి సత్తా చాటే ప్రయత్నం చేస్తారు అని అంటున్నారు. దీని వల్ల ఇండియా కూటమిలో కాంగ్రెస్ కి , రాహుల్ గాంధీకి కూడా పెను సవాల్ గా మారే చాన్స్ ఉంటుందని అంటున్నారు. ఆప్ ఎంతగా పుంజుకుంటే అంతగా కాంగ్రెస్ కి నష్టం అని అంటున్నారు. ఇండియా కూటమిలోకి ఆప్ ని చేర్చుకుని ఆయనతో కలసి అడుగులు వేస్తే సంగతేమో కానీ లేకపోతే ఆప్ ముందు కాంగ్రెస్ ఇబ్బంది పడక తప్పదని అంటున్నారు.

## నేడు చంద్రగ్రహణంతో యాదాద్రి ఆలయం మూసివేత

(మొదటి పేజీ తరువాయి)

**యాదగిరిగుట్ట,(క్రైమ్ మిర్రర్):** ఈ నెల 3న సంపూర్ణ చందగ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయాన్ని మూసివేస్తున్నట్టు ఆలయ ఈవో భవానీశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. చందగ్రహణం కారణంగా ప్రధానాలయంతో పాటు ఉపాలయాలు, అనుబంధ దేవాలయాలలో ఉదయం 7 గంటలలోపు సుప్రభాత, నిజాభిషేకం, అర్చనలు ముగించి మూసివేస్తామని వెల్లడించారు. 4వ తేదీన ఉదయం 3 నుంచి 5.30 గంటల వరకు ప్రధానాలయంతో పాటు ఉపాలయాలను తెరిచి గ్రహణ దోష పరిహారార్థం సంప్రోక్షణ, ఆలయ శుద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం సుప్రభాతం, తిరువారాధన, బాలబోగం, ఆరగింపు, నిజాభిషేకం నిర్వహించి, ఉదయం 8.45 గంటలకు ఉభయ దర్శనాలను ప్రారంభిస్తామని చెప్పారు. చందగ్రహణం సందర్భంగా స్వామివారి సన్నిధిలో రేపు జరిగే హోలికోత్సవాన్ని సోమవారం సాయంత్రం నిర్వహిస్తామని ప్రకటించారు.

## క్రీడాకారులకు ఆర్థిక సాయం

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. 2026-2027 బడ్జెట్ లో క్రీడాకారులకు ఆర్థిక సహాయం, ఇతర వసతులపై డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆ రాష్ట్ర ప్రభుత్వం నూతన క్రీడా పాలసీ తీసుకు వచ్చి క్రీడలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను ఆటల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని మంత్రి వివరించారు. అందులో భాగంగా క్రీడా శాఖకు 2026-2026 బ్జడెట్ లో అధిక నిధుల కేటాయింపుతో పాటు, క్రీడాకారులకు ఆర్థిక సహాయంపై అధికారులతో చర్చించారు. ఒలంపిక్, పారా ఒలంపిక్, అంతర్జాతీయ, జాతీయ ఆటల పోటీల్లో పతకాలు సాధిందించిన వారికి ఆర్థిక సహాయం అందించేలా బ్జడెట్ లో కేటాయింపులు ఉండేలా ప్రతిపాదనలు పంపాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## రాజ్యసభకు మరో రెండురోజులే గడువు

బలం రీత్యా కాంగ్రెస్ గెలచుకునే అవకాశం ఉంది. అయితే ఇప్పటి వరకు అబ్యరథులను ఖరారు చేయలేదు. వికారాబాద్ వేదికగా జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల సమావేశంలో రాజ్యసభ సభ్యుల ఎంపికపై పార్టీ అగ్రనేతలు మధ్య సోమవారం కీలక చర్చ జరిగిందని సమాచారం. సామాజిక సమీకరణలు దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర నేతలను పార్టీ అగ్రనేతలు సూచించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయని బలమైన నేతలకు ఈ సీట్లు కేటాయించాలనే అంశంపై ఈ సందర్భంగా చర్చ జరిగింది. ఎంపీల రేసులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీ వీ హన్మంతరావు, బెల్లయ్య నాయక్, దొమ్మాటి సాంబయ్య పేర్లను ఈ సందర్భంగా వారు ప్రస్తావించినట్లు తెలుస్తోంది. రెండు రోజుల్లో రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించేలా పార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈ రాజ్యసభ సభ్యుల ఎంపికపై జరిగిన చర్చలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాది, మాజీ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీని తమిళనాడు నుంచి రాజ్యసభకు పంపేందుకు తెలంగాణ నేతలు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

## ప్రజాభిప్రాయం మేరకు నడుచుకోవాలి

అధికారులు ఆ మేరకు కృషి చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అధికారుల తీరుపై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకూడదని తేల్చిచెప్పారు. ఈ నెల నుంచి కనీసం 80 శాతం నుంచి 90 శాతం తగ్గకుండా పబ్లిక్ పర్సెప్షన్ ఉండాలని స్పష్టం చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనలో 'పబ్లిక్ పర్సెప్షన్' కు అధిక ప్రాధాన్యతని స్తున్నారు. సోమవారం ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌పై క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ..'పెన్షన్ల పంపిణీలో లోటుపాట్లు తలెత్తుతున్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఆర్టీసీ బస్సు సర్వీసులు బావున్నా.. ఆర్టీసీ బస్ స్టేషన్‌లో సౌకర్యాలు, ఔట్ సోర్సింగ్ సర్వీసులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలి.

## ఇజ్రాయిల్ దాడులు ఉధృతం

చెందిన ప్రముఖ వార్త 'అల్ హదత్' పేర్కొంది. దక్షిణ లెబనాన్ ప్రాంతంలోని హెజ్‌బొల్లా స్థావరాలపై సోమవారం ఇజ్రాయెల్ రక్షణ దళంవైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో మహ్మద్ రాడ్ (ఓనీరజీపపజీట ఖీజీజీట) మృతి చెందారు. ఈ ఉగ్రసంస్థకు చెందిన మరికొందరు ఉన్నతాధికారులు కూడా తమ దాడుల్లో మృతి చెందారని ఐడీఎఫ్ తెలిపింది. అయితే వారి వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకు 31 మంది మృతిచెందగా.. 149 మంది గాయపడినట్లు లెబనాన్ ప్రకటించింది. హెజ్‌బొల్లా నేతలు లెబనాన్ రక్షణ కంటే ఇరాన్ కోసం ఎక్కువ పని చేశారని, వారి చర్యలకు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఐడీఎఫ్ అధికారి రఫీ హెచ్చరించారు. మొదట హెజ్‌బొల్లా తమపై రాకెట్ దాడులకు పాల్పడడం వల్లే ప్రతి దాడులు చేశామని ఆయన తెలిపారు. మరోసారి వారు ఇటువంటి చర్యలకు దిగకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా.. లెబనాన్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, కీలక నేతల కార్యాలయాలపై దాడులు చేపట్టామన్నారు. హెజ్‌బొల్లా రాజకీయ, సైనిక విభాగాల్లో కీలక పాత్ర పోషించే రాడ్ మృతి ఆ సంస్థకు కోలుకోలేని దెబ్బని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. హెజ్‌బొల్లా ఆయుధాలను, కమాండ్ సెంటర్లను ధ్వంసం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ 'ఆపరేషన్ రోరింగ్ లయన్'ను వేగవంతం చేసింది. మరిన్ని దాడులు చేయడానికి ముందు దక్షిణ లెబనాన్‌లోని 50 గ్రామాలను ఖాళీ చేయాల్సిందిగా అక్కడి ప్రజలకు సూచించినట్లు ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు.

**ఇరాన్ ప్రతీకార దాడులు ముమ్మరం**

అమెరికా స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇప్పటికే అనేక భవనాలు, కీలక స్థావరాలు నేలమట్టం అయ్యాయి. అయితే తాజాగా సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటైన అరామ్‌కో రిఫైనరీపై ఇరాన్ డ్రోన్ దాడి చేసినట్లు తెలుస్తోంది. రాస్ తనురాలోని ఈ రిఫైనరీపై షాహెద్-136 డ్రోన్‌తో దాడి చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీనికి సంబంధించిన దృశ్యాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్నాయి. ఈ దాడి ప్రభావం చమురు ధరలపై ఉంటుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మీడియా కథనం ప్రకారం.. సోమవారం ఇరాన్ అరామ్ కో రిఫైనరీపై దాడి చేసింది. ఈ దాడి కారణంగా చమురుశుద్ధి కేంద్రం వద్ద భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘటన నేపథ్యంలో ర్గి÷నైరీని తాత్కాలికంగా మూసివేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే, ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని సమాచారం. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆస్తి, ప్రాణనష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులకు ఇరాన్ ప్రతీకార దాడులకు దిగిన తరువాత చమురు ధరలు గణనీయంగా పెరిగాయి.

## రాహుల్‌ను ప్రధాని చేయడమే మన కర్తవ్యం

డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకోసం మనమంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మోడీ వల్ల దేశానికి తీరని నష్టం జరుగుతోందన్నారు. రాషహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమమని అన్నారు. వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో తానెప్పుడూ పైరవీలు చేయలేదన్నారు. గతంలో ప్రజాసమస్యలపై గళం విప్పిన తనపై కేసులు నమోదు చేశారని గుర్తు చేసుకున్నారు. ఆదివారం సైతం తాను కోర్టుకు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. ఈ 19 ఏళ్లలో జడ్పీటీసీ నుంచి తాను సీఎం అయ్యానని గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో పార్టీ పదవులు సైతం నిర్వహించానని చెప్పారు.

## దుబాయ్ లో చిక్కుకుపోయిన తుమ్మల నాగేశ్వరరావు.. క్షేమంగా ఉన్నానని వెల్లడి

అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య రేగిన భీకర పోరు ప్రపంచ దేశాల్లో ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతికి ప్రతీకారంగా ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడుతుండటంతో గల్ఫ్ దేశాలన్నీ యుద్ధ క్షేత్రాలుగా మారాయి. ఈ అనూహ్య పరిణామాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. తన కుటుంబ సభ్యుల్లో ఒకరు అనారోగ్యానికి గురి కావడంతో వారిని పరామర్శించేందుకు ఐదు రోజుల క్రితమే ఆయన దుబాయ్ వెళ్లారు. అయితే ఇరాన్ తన క్షిపణి దాడుల లక్ష్యాన్ని యూఏఈ, కువైట్, ఖతార్ వంటి దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలు, విమానాశ్రయాల వైపు మళ్లించడంతో అక్కడ యుద్ధ వాతావరణం నెలకొంది. భద్రతా కారణాల దృష్ట్యా దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అక్కడి ప్రభుత్వం తాత్కాలికంగా మూసివేయడంతో పాటు అన్ని విమాన సర్వీసులను రద్దు చేసింది. ప్రస్తుతం దుబాయ్‌పై ఇరాన్ దాడుల నేపథ్యంలో అక్కడి జనజీవనం పూర్తిగా స్థంభించిపోయింది.

## తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం..

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండల తీవ్రత అత్యధికంగా ఉండనుందని స్పష్టం చేసింది. సాధారణంగా వేసవిలో ఉండే ఉష్ణోగ్రతల కంటే ఈసారి పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని, ముఖ్యంగా వడగాల్పుల రోజులు గణనీయంగా పెరుగుతాయని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. ఇప్పటికే ఫిబ్రవరి నెలలో 2001 తర్వాత అత్యల్ప వర్షపాతం నమోదు కావడం, చలి తీవ్రత తక్కువగా ఉండటం రాబోయే కఠిన వేసవికి సంకేతాలని అధికారులు విశ్లేషిస్తున్నారు.

ఈ వేసవిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వడగాల్పులు వీచే రోజుల సంఖ్య 3 నుంచి 15 రోజుల వరకు, కొన్ని ప్రాంతాల్లో అంతకంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా తెలంగాణలోని ఉత్తర జిల్లాలపై సూర్యుడు నిప్పులు చెరిగే ప్రమాదం ఉంది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మెదక్, సిద్దిపేట్, హనుమకొండ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌ను దాటే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హైదరాబాద్‌లోనూ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల పైనే నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఎన్సో న్యూట్రల్ పరిస్థితులు ఏర్పడుతుండటంతో వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయి.తీవ్రమైన ఎండల కారణంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారు బయట తిరగడం తగ్గించుకోవాలని ఐఎండీ సూచించింది. పెరిగే ఉష్ణోగ్రతలు ప్రజల ఆరోగ్యంపైనే కాకుండా నీటి వనరులు, విద్యుత్ డిమాండ్‌పైనా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రభుత్వ యంత్రాంగం, స్థానిక సంస్థలు నీటి ఎద్దడి తలెత్తకుండా, వడదెబ్బ మరణాలు సంభవించకుండా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. మరోవైపు పొరుగున ఉన్న తమిళనాడులోనూ పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. అక్కడ కూడా మార్చి నుంచి మే వరకు మూడు నెలల పాటు తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ తెలిపింది. ముఖ్యంగా ఆ రాష్ట్ర ఉత్తర జిల్లాల్లో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు కానున్నాయి. అయితే, కోమరిన్ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో పశ్చిమ కనుమల ప్రాంతాల్లోని జిల్లాల్లో మాత్రం రాబోయే రెండు నుంచి ఐదు రోజుల పాటు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఇది స్థానికులకు కాస్త ఉపశమనం కలిగించవచ్చని వాతావరణ కేంద్రం పేర్కొంది.

## బాన్సువాడ ఘటన దురదృష్టకరం

మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలోని భూదాన్ భూముల్లో పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లో ఎన్ని ఇళు ్లన్నాయి? ఎన్ని కూల్చారు? అనే దానిపై చర్చకు సిద్ధమా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన పర్యటన పాకెట్ మనీ కోసమేనా అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబానికి కాంగ్రెస్ రూ.10 వేలకోట్లు ఇవ్వ గలదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పారన్నారు. ఒక్క తెలంగాణ నుంచే వెయ్యి కోట్లు గాంధీ కుంబానికి వెళ్తాయని ఆరోపించారు. కామారెడ్డి బాన్సువాడలో జరిగిన కలహాలలో జైలుకి పోయిన బాధితుల కుటుంబ సభ్యులను బండి సంజయ్ పరామర్శించారు. ముఖ్యమంత్రి బలిసినోడిని వదిలి పెట్టి నిరుపేదల జోలికి పోతున్నారు. రాహుల్ గాంధీ చేస్తున్నది రాజకీయ పర్యటనా? లేక కలెక్షన్ల సమీక్షనా? అని రాష్ట్రం చూస్తుందని అన్నారు. హైదరాబాద్ లో ఫాతిమా కళాశాలను వదిలి పెట్టి ఖమ్మంలో కళాశాలలను కూల్చిన గొప్పతనం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది. రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల జోలికి వస్తే అదే బోల్డోజర్లు తీసుకుని నీపైకి వస్తాం. గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయక పోయినా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మనం తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్లనే మనం ఈ గోస పడుతున్నాం. వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మనం ఆలోచించి ఓటు వేయాలి. కామారెడ్డిలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డిపై దాడి చేశారు. కాంగ్రెస్ పార్టీ దాడులు చేస్తే మేము సహించి ఊరుకోవడానికి బిఆర్ఎస్ నాయకులం కాదు. దేశంలో 20 రాష్ట్రాల్లో మేము అధికారంలో ఉన్నాం. అరాచకాలు, కూల్చివేతలు వెంటనే మానండి, ఇలాంటివి పునరావృతం అయితే మా ప్రణాళిక మేము సిద్ధం చేసుకుంటాం. గత 9 రోజులుగా వికారాబాద్ జిల్లా అనంతగిరి గుట్టల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం కొనసాగు వేశంలో పాల్గొని డీసీసీ అధ్యక్షులు, ముఖ్య నేతలకు దిశా నిర్దేశర చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ ఇక్కడికి వచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళిక బద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కా ర్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై వారితో చర్చించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 3-3-2026


# ఘనంగా శ్రీ కనకదుర్గా మాత తృతీయ ఆలయ వార్షికోత్సవ వేడుకలు




**మందమర్రి మార్చి 2 (క్రైమ్ మిర్రర్) :** మందమర్రి ఏరియా ఆర్కే-1 మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఆవరణలో శ్రీ కనకదుర్గా మాత తృతీయ ఆలయ వార్షికోత్సవ వేడుకలు రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో జరిగాయి. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ త్రయోదశి (మార్చి 1) ఆదివారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు, సోమవారం నాటి మహా అన్నదాన కార్యక్రమంతో ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఆదివారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచ గవ్య ప్రాశనం ,రక్షాబంధనం, ఋత్విక్ వరుణం, అఖండ దీప స్థాపనం, అంకురారోపణం, నవగ్రహ, వాస్తు ,క్షేత్రపాలక, యోగిని మాతృకా, సర్వతోభద్ర మండల పూజ జప అనుష్టానములు, అగ్ని స్థాపన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం వేళ చండీ ఉపాసకులు బ్రహ్మశ్రీ ముస్త్యాల సంతోష్ శర్మ గఆధ్వర్యంలో రుద్ర సహిత చండీ హవనం, చతుర్వేద సేవలు, భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. రెండవ రోజైన సోమవారం ఉదయం నుండి మండప నిత్య పూజలు, దేవత వాహనములు, రుద్ర హోమం, దుర్గా హోమం, శాంతి హోమం, బలి ప్రధానం, నిర్వహించి, అనంతరం అత్యంత పవిత్రమైన మహా పూర్ణాహుతి, మహా కుంభాభిషేక కార్యక్రమాలను వేద మంత్రోచ్చారణల మధ్య పూర్తి చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జి.ఎం.ఎన్.రాధాకృష్ణ, బెల్లంపల్లి ఏరియా జి.ఎం. విజయ్ భాస్కర్ రెడ్డి, బెల్లంపల్లి రీజియన్ జి.ఎం. రఘు కుమార్ రెస్క్యూ జి.ఎం. శ్రీనివాస్ రెడ్డి ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ గనుల విభాగాలకు చెందిన హెచ్.ఓ.డి లు, అధికారులు పాల్గొన్నారు. వార్షికోత్సవం ముగింపు సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమం భక్తులు వివిధ రాజకీయ పార్టీనాయకులు, ప్రజా ప్రతినిధులు, పురప్రజలు ఈ అన్నదానంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాదిగలకు రాజ్యసభలో రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వాలి

- కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసింది
- లోక్‌సభలో ఒక్క అవకాశం కూడా ఇవ్వలేదు
- అధిష్టానాన్ని ఒప్పించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదే
- తెలంగాణలో మాదిగలకే ప్రాతినిధ్యం లేదు
- సామాజిక న్యాయం పాటించాల్సిన సమయం వచ్చింది
- రెడ్డి వర్గానికే మళ్లీ రాజ్యసభ అంటే అన్యాయం
- రాజ్యసభ స్థానం కేటాయించే వరకు పోరాటం
- జిల్లా వ్యాప్తంగా నిరసనలకు సిద్ధం
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 02:** సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా సమీపంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ సోమవారం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి ప్రస్తుతం భర్తీ కాబోతున్న రాజ్యసభ స్థానాల్లో కనీసం ఒక స్థానం అన్న కేటాయించాలని డిమాండ్ చేశారు. గత లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క అవకాశం కూడా ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. ఇప్పటికైనా ఆ తప్పును సరిదిద్దుకుని మాదిగలకు పార్లమెంటులో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అధిష్టానాన్ని ఒప్పించి మాదిగలకు రాజ్యసభ స్థానం వచ్చేలా చూడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని స్పష్టం చేశారు.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం నుంచి పార్లమెంటులో ఓసీలు, బీసీలు, ఎస్టీలు అలాగే ఎస్సీల్లో మాలలకు ప్రాతినిధ్యం ఉందని, కానీ మాదిగలకు మాత్రం ఎలాంటి ప్రాతినిధ్యం లేదని తెలిపారు. ఇప్పటికే రాజ్యసభలో ప్రాతినిధ్యం ఉన్న సామాజిక వర్గాలకు మళ్లీ అవకాశం ఇవ్వడం కంటే, రాజకీయంగా ప్రాతినిధ్యం లేని మాదిగలకు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించాలని డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలంగాణ నుంచి ఇద్దరు మాదిగలు లోక్‌సభలో ప్రాతినిధ్యం వహించారని, అలాగే రాజ్యసభలో కూడా మాదిగ సామాజిక వర్గానికి అవకాశం లభించిందని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి పాలనలో మాదిగలు లోక్‌సభలోనూ, రాజ్యసభలోనూ ఒక్కరు కూడా లేకుండా పోయారని ఆరోపించారు. మాదిగ బిడ్డే ముఖ్యమంత్రిగా ఉన్నాడని చెప్పుకున్న రేవంత్ రెడ్డి, ఆచరణలో మాత్రం మాదిగ జాతిపై సవతి ప్రేమ చూపుతున్నారని విమర్శించారు. ఇటీవల భర్తీ చేసిన ఐదు శాసనమండలి స్థానాల్లో కూడా మాదిగలకు ఒక్కటైనా ఇవ్వలేదని తెలిపారు. ఇప్పుడైనా చిత్తశుద్ధిని నిరూపించుకునే సమయం వచ్చిందని అన్నారు. ప్రస్తుతం భర్తీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకటి మాదిగలకు కేటాయించేలా అధిష్టానాన్ని ఒప్పించి న్యాయం చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైనే ఉందన్నారు. లేకపోతే మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అవసరమైతే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పెద్ద గీత మాదిగ, వెంకటేష్ మాదిగ, గంధగళ్ల వీరయ్య మాదిగ, నల్లోళ్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, కొంగేరి కృష్ణ మాదిగ, మోహన్ మాదిగ, జంగం నవీన్ మాదిగ, పెంటయ్య మాదిగ, ఎర్రోళ్ల రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## సీఐ హనుమంత్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ అధ్యక్షులు

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజున మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ అధ్యక్షులు నవీన్, సంస్థ సభ్యులు పోచం లక్ష్మణ్, కూరెళ్ల మనికుమార్ లు మర్యాద పూర్వకంగా సీఐ హనుమంత్ ని కలిసినారు. వారు నిర్వహిస్తున్న మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ చేస్తున్నటువంటీ కార్యక్రమాలను సీఐ హనుమంత్ కి వివరించారు. సంస్థ ద్వారా చేస్తున్నటువంటి కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందచేస్తానని తెలియజేశారని అన్నారు.

## కూరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

### విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు డిఇఓ,ఎంఇఓ, కలెక్టర్,ఎమ్మెల్యే,ఎడ్యుకేషన్ మినిస్టర్,టీచర్స్ గా పాత్రలు పోషించి గ్రామస్థులను ఆకర్షించారు. పాఠశాల జీహెచ్ఎం ఏ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ తమ పాత్రలలో జీవించారు. వారు ప్రజాస్వామ్య పద్దతిలో తమను తామే పరిపాలించే అనుభవం,న్యాయకత్వ లక్షణాలు తెలుసుకున్నారు అని ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యని ఉపాధ్యాయులు శ్రీను,జానయ్య,వెంకన్న, సైదచారి,సురేందర్,వేణు, అండమ్మ,మచ్చగిరి, రామాంజమ్మ,క్రిష్ణ,శ్రీకాంత్, రాజయ్య,జాకీర్,తదితరులు పాల్గొన్నారు.

# వాహన దారుడి పై అకారణంగా దాడి చేసిన పోలీస్ కానిస్టేబుల్లా పై చర్యలు తీసుకోవాలి

## ఎమ్మార్పియస్, యువజన సంఘాలు, బీసీ, సామాజిక సంఘాలు

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఫిబ్రవరి 26 వ తేదీన మహబూబాబాద్ నుండి హైదరాబాద్ కు వెళ్తున్న వాహన దారుడి పై, వారి అమ్మ పై దాడిచేసిన కానిస్టేబుళ్లను తక్షణమే సస్పెండ్ చేయాలని, చట్టపరంగా శిక్షించాలని బాదితుల తో కలసి ఎమ్మార్పియస్, బీసీ సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓకి ఫిర్యాదును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాదితులు ధర్మారపు శ్రీశైలం,ధర్మారపు రామక్క.ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఆత్మకూరు(ఎం) ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నేతాజీ యువజన మండలి అధ్యక్షులు దొంతరబోయిన మురళీ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు దొంతరాబోయిన భాస్కర్, ఎమ్మార్పియస్ మండల నాయకులు మందుల లింగ స్వామి మాదిగ,వార్డు సభ్యులు గట్టు విశాల్, యువజన సంఘాల నాయకులు నాతి మల్లిఖార్జున్, కిరణ్ గౌడ్, బాబు తదితరులు పాల్గొన్నారు.




## జన గణనలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను సూపర్వైజర్లుగా నియమించాలి

### పరిగి ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించిన పిఆర్టియు మండల అధ్యక్షులు డి బుగ్గయ్య



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** జనగణన సర్వేలు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను సూపర్వైజర్లుగా నియమించాలని పిఆర్టియు పరిగి మండల అధ్యక్షులు డి బుగ్గయ్య ఉపాధ్యాయులతో కలిసి పరిగి ఎమ్మార్వో శ్రీమతి ఎం.వెంకటేశ్వరికి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల రాష్ట్ర అసోసియేషన్ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీరామాంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు యండి ఉస్మాన్ అలీ, గార్ల ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మే నెల 11 తేదీ నుండి జూన్ నెల 10 వరకు నిర్వహించే జన గణన సర్వేలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సూపర్వైజర్ గా విధులు కేటాయించాలని వారు పేర్కొ న్నారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు విద్యారంగంలో 25 సంవత్సరాలకు పైగా సేవా అందిస్తున్నారని సీనియర్లుగా పని చేయిస్తున్న వీరికి సూపర్వైజర్లుగా తప్పక విధులు కేటాయించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీ మొగులయ్య, బసవరాజు, అంజలయ్య, వై వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయంలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



**మందమర్రి టౌన్ మార్చి 02 క్రైమ్ మిర్రర్:** మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు జయంతి వేడుకలను మందమరి జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా జి ఎం ఏ రాధాకృష్ణ హాజరై పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూబడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాదరావు అని, ఆయన ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్గా సమర్థ వంతంగా విధులు నిర్వహించారన్నారు. శ్రీపాదరావు జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి ఎల్ ప్రసాద్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, డీజీఎం పర్సనల్ అశోక్, సీ.ఎం.ఓ.ఏ.ఐ జాయింట్ సెక్రెటరీ రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, ఏఐటీయూసీ జి.ఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## సురక్షితంగా -- సంప్రదాయబద్ధంగా హోలీ వేడుకలు జరుపుకుందాం

### శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో, సహజ సిద్ధమైన రంగులను ఉపయోగిస్తూ ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని నెలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ గారు సూచించారు. పండుగ సందర్భంగా ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. వాహనాలపై లేదా ఎలాంటి శాంతిభద్రతా సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659138,8712659139 కు సమాచారం అందించాలని సూచించారు. హోలీ అనంతరం చెరువులు, లోతట్టు ప్రాంతాలు, ప్రాజెక్టుల వద్ద స్నానాలు చేసే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను గమనిస్తూ సరైన మార్గనిర్దేశం చేయాలని, ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. రంగుల హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తూ మండల ప్రజలకు పోలీసు శాఖ తరపున హోలీ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.

# నిమ్జ్ అభివృద్ధి పనులకు వేగం పెంచాలి

- భూముల సరిహద్దుల గుర్తింపుపై సమీక్ష
- పెంచింగ్ పనులు త్వరితగతిన పూర్తి
- నిమ్జ్‌కు అనుసంధాన రహదారుల విస్తరణ
- పది రోజుల్లో సర్వే పూర్తి చేయాలి
- హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు
- ఎస్ఆర్ఆర్ కంపెనీకి భూముల అప్పగింత
- అభివృద్ధి పనుల నేపథ్యంలో పంటలపై ఆంక్ష
- సర్వేకు శాంతియుత వాతావరణం అవసరం
- హద్దురాళ్లు తొలగిస్తే చట్టపరమైన చర్యలు
- మున్సిపల్ పట్టణాల అభివృద్ధిపై వినతి
- పాఠశాల వసతి గృహాల్లో సానిటేషన్ సమస్యలు
- అనుమతులు వెంటనే మంజూరు చేయాలి
- సంబంధిత శాఖలతో సమీక్షకు ఆదేశం



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 02: జహీరాబాద్ ప్రాంతంలోని నిమ్జ్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిమ్జ్ మొదటి దశ లో స్వాధీనం చేసుకున్న భూముల సరిహద్దుల గుర్తింపు, ఫెన్సింగ్ పనులు, సమీప రహదారుల అభివృద్ధి, నిమ్స్‌కు అనుసంధానించే ముఖ్య మార్గాల విస్తరణ వంటి అంశాలపై నిమ్జ్, టి జి ఐ ఐ సి అధికారులు, సర్వే, రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నిమ్జ్ లో మౌలిక వసతులు కల్పించే ఎస్ఆర్అర్ కన్స్ట్రక్షన్ కంపెనీకి ఇప్పటి వరకు సేకరించిన భూములను అప్పగించాలని కలెక్టర్ సూచించారు. లే అవుట్ అభివృద్ధి చేసేందుకు వీలుగా పది రోజుల్లో సర్వే పూర్తి చేయాలన్నారు. లే అవుట్ ప్రకారం రోడ్లు, ఇతరత్ర మౌలిక వసతులు కల్పించేందుకు సేకరించిన భూముల్లో హద్దురాళ్ళను ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. గతంలోనే భూములు తీసుకుని రైతులకు నష్ట పరిహారం చెల్లించామని కానీ మొన్నటివరకు ఆ భూముల్లో పనులు చేపట్టకపోవడంతో పంటలు సాగు చేసుకునేందుకు అవకాశం ఇచ్చామని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం అభివృద్ధి పనులు చేపట్టనుండటం తో ఇకపై పంటలు వేయకుండా చూడాలని, ఐదివరకే పంటలు వేసి ఉంటే కోతలు పూర్తయ్యే వరకు వేచి చూడాలన్నారు. సర్వే ఎలాంటి ఆటంకాలు లేకుండా శాంతియుత వాతావరణం లో నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సర్వే సందర్భంగా వేసిన హద్దు రాళ్ళను రైతులేవరూ తొలగించవద్దని, అలా చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశం లో అడిషనల్ కలెక్టర్ లు మాధురి, పాండు లతో పాటు టీజిఐఐసి జోనల్ మేనేజర్ విఠల్, జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, తాహిల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలోని మున్సిపల్ పట్టణాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల కోసం కావాల్సిన పాలనాపరమైన అనుమతులను వెంటనే మంజూరు చేయాలని సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు జయప్రకాశ్ రెడ్డి కలెక్టర్‌ను అభ్యర్థించారు. పట్టణాల్లోని పాఠశాలల వసతి గృహాల్లో సానిటేషన్, టాయిలెట్స్ సమస్యలు వంటి అంశాలను కూడా ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. సంబంధిత శాఖల అధికారులను ఆ సమస్యలపై సమీక్షించి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. వినతి పత్రాన్ని అందుకున్న కలెక్టర్, అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**అందించిన బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బాషబోయిన ఉప్పలయ్య యాదవ్**



క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి02: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లయాగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జినుకల మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతితో టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు భాష బోయిన ఉప్పలయ్య 5000 రూపాయలు మరియు బ్యాంకు డైరెక్టర్ పుట్ట నర్సిరెడ్డి 3000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు భూపాల్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాంబండ రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఏకశిలా పర్వతంలో పై వెలిసిన శ్రీ రామండ రామలింగేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులు సమర్పించుకున్న హుఃడిని దేవాలయ ఈఓ బాల నరసయ్య ఆధ్వర్యంలో లెక్కించడం జరిగింది. శివరాత్రి బ్రహ్మోత్సవాలలో స్వామి వారికి భక్తులు సమర్పించుకున్న హుండిని సోమవారము లెక్కింపుగా వచ్చిన రూపాయలు 2,01,853/- రూపాయలు వచ్చినట్లు బాల నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు ప్రణీత్ కుమార్, వికారాబాద్ డివిజన్ ఇన్స్పెక్టర్ దేవాలయ మాజీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, బండవెల్లికిచర్ల గ్రామ సర్పంచ్ శ్రీనయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి మాజీ సభ్యులు దేవాలయ అర్చకులు దశరథం పాండుశర్మ శ్రీ సాంబశివాణి సేవా సమితి సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రావిర్యాలలో పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు ఇనర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కష్టపడి చదవండి... ఉత్తీర్ణత సాధించండి...!

పదవతరగతి విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 66వ డివిజన్ రావిర్యాలలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన మాజీ మంత్రి ,మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ...పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న క్రమంలో ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా డిప్రెషన్లో ఉండకుండా జాగ్రత్తగా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. నిత్యం క్రమశిక్షణగా ఉంటూ ఉపాధ్యాయులు నేర్పించిన విద్యను అభ్యసించాలని అప్పుడే తాము అనుకున్నా లక్ష్యాలను చేరుకోగలుగుతారని అన్నారు. ఉన్నత చదువులు చదివి ఐఏఎస్,ఐపీఎస్, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, మంచి విద్యను అభ్యసించి ఉన్నత పదవులలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించాలని తెలిపారు. ఉన్న ఊరు కన్నతల్లి ఎలాగో, పాఠశాలలో విద్య నేర్పిన ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల పేర్లు గొప్పలు చెప్పుకునే విధంగా తనవంతుగా కష్టపడి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవము





**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కోరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తేది: 02.03.2026 సోమవారం రోజున నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవమునకు ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ కట్టేకోల సుశీల హనుమంత్ గౌడ్. సర్పంచ్ మాట్లాడుతూ ఒక్క రోజు అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా ఉపాధ్యాయులుగా వేషధారణ చేసిన విద్యార్థులు నిజ జీవితంలో కూడా ఇలాంటి ఉన్నత స్థానాలలో స్థిర పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సిహెచ్ ఎల్లమ్మ, గ్రామ పెద్దలు హనుమంత్ గౌడ్ , బుడిగే వెంకటయ్య గౌడ్, ఉపాధ్యాయులు డి వెంకన్న, స్వామి,రవి,వరప్రసాద్, శ్రీనివాస్ చారి,అనురాధ,వెంకటేశంలు పాల్గొన్నారు.

## బీరంగూడ మల్లారెడ్డి కాలనీలో ఘనంగా కామదహన కార్యక్రమం

పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 02: బీరంగూడ జీహెచ్ఎంసీ పరిధిలోని మల్లారెడ్డి కాలనీలో సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కామదహన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, ఆయన సతీమణి మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కాలనీ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సత్సంప్రదాయాలను కాపాడుకుంటూ పండుగలను సోదరభావంతో, ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. కామదహనంతో చెడు నశించి, మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## ఘనంగా బిజెపి పార్టీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి జన్మదిన వేడుకలు.

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి జన్మదిన వేడుకలు బిజెపి పార్టీ శ్రేణుల సమక్షంలో సోమవారం ఘనంగా జరిగాయి. పరిగి నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు అభిమానులు పరిగి పట్టణ కేంద్రంలోని మారుతి కిరణ్ బూనేటి నివాసానికి చేరుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులు బిజెపి శ్రేణుల సమక్షంలో మారుతి కిరణ్ బూనేటి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాధవ రెడ్డి,గణపురం వెంకటయ్య, దిశా కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్,పాండుగౌడ్, అడ్వకేట్ రాము యాదవ్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కేశవులు, ఉగ్ర నరసింహ, జాజుల అనిల్, రామ్ రెడ్డి, యాదయ్య, అనసూయ,శ్యామ్ సుందర్, వివిధ మండలాల అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ఘనంగా రాధాకృష్ణుల దేవతా మూర్తుల విగ్రహాల ఊరేగింపు

గండిపేట(క్రైం మిర్రర్): రాధాకృష్ణుల దైవ ప్రేమకు అంకితమైన ప్రధాన పండుగల్లో డోలా పౌర్ణమి ఒకటి, అందులో భాగంగా ఒడిశా బెంగాల్ అస్సాంలలో ఫాల్గుణ మాసపు పూర్ణమి రోజున పండుగ జరుపుకోవడం ఆనవాయితీ. కాగా అందులో భాగంగా హైదరాబాద్‌లో తొలిసారి ఇస్నాపూర్ జగన్నాథ్ మందిరం కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రధాన వసంత ఉత్సవం డోలా పౌర్ణమి జరుపుకున్నారు. పండుగలో రాధాకృష్ణుల దేవతా మూర్తుల విగ్రహాలను సర్వాలంకరముగా అలంకరించిన ఊయలలో, భక్తులు రంగులు చల్లుకుంటూ, బాజా భజంత్రీలతో, కేరింతలతో నార్సింగి పరిధిలోని మై హోమ్ అవతార్ నుంచి భారీ సంఖ్యలో పాలొగని భక్తులు ఊరేగింపుగా సాయంత్రం బయలుదేరి ఒరియా సాంప్రదాయ పద్ధతిలో ప్రతి సభ్యుని ఇంటికి వెళ్లి పూజాధికాలు చేస్తూ పుప్పాలగూడ శివాలయం గుండా తిరుమల హిల్స్‌లోని అంజనాద్రి టవర్స్‌కు రాత్రికి రావడం, అక్కడ హోలీ పండుగతో సమానమైన ఆటపాటలతో భక్తిపరమైన భజనలు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో దిలీప్ కక్కడ్, అందె లక్ష్మణరావు, బత్తుల బాపూజీ, రంగాచారి, నాగేంద్రరావు, నవజ్యోతి పాణిగ్రహి, కార్యదర్శి గౌరవంగ్ మహంతి, కోశాధికారి ప్రదీప్‌సాహు, సభ్యులు శ్రద్ధానంద మహంతి, రమాకాంత్ సాహు తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 02:** భద్రాచలం ఐటిడిఏ రోడ్‌లో గల బ్రహ్మకుమారీస్ రాజయోగ ధ్యాన కేంద్రంలో టైలర్స్ డే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.. సమాజానికి నిశ్శబ్దంగా కానీ అమూల్యమైన సేవ అందిస్తున్న టైలర్స్ని గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. "చేతి పని -- ఆత్మ గౌరవం" అనే ప్రధాన అంశంతో జరిగిన ఈ కార్యక్రమంలో టైలరింగ్ వృత్తి గౌరవం, స్వావలంబన ప్రాముఖ్యతను వివరించారు. ప్రాంతంలోని సీనియర్ టైలర్స్ ని కండువాలు, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. సంస్థ నిర్వాహకులు బి.కె. కృష్ణవేణి నిత్య జీవితంలో వచ్చే ఒత్తిడిని తగ్గించుకుని, సహజరీతిలో ఆధ్యాత్మికతను అలవాటు చేసుకోవడం మరియు రాజయోగ ధ్యానం ద్వారా మనశ్శాంతిని పొందే మార్గాలను అద్భుతమైన ప్రసంగం ద్వారా వివరించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఆదివారం ఉదయం 10:00 నుండి 12:00 గంటల వరకు లేదా సాయంత్రం 4:00 నుండి 6:00 గంటల వరకు నిర్వహించే ఉచిత ధ్యానం తరగతులకు ఎవరైనా హాజరై లాభం పొందవచ్చని తెలిపారు.




కార్యక్రమంలో టైలర్స్ విశేషాలను ప్రతిబింబిస్తూ స్వీయ రచనతో భావన అక్కయ్య గారు ఆలపించిన చక్కని పాట అందరినీ ఆనందపరిచింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించిన రాజయోగ ధ్యానం ద్వారా అపూర్వమైన శాంతి, ఆనంద అనుభూతి కలిగిందని పాల్గొన్న వారు తమ అనుభవాలను వ్యక్తం చేశారు. ఉచిత ధ్యానం తరగతులు మరియు పిల్లల కోసం నిర్వహించబడే ఉచిత సమ్మర్ క్యాంప్ వివరాల కోసం ?? 8247671672 నంబర్‌ను సంప్రదించవచ్చు.

# దీర్ఘకాల సేవల అనంతరం ఘన వీడ్కోలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.. పంచాయతీరాజ్ శాఖకు చెందిన జూనియర్ అసిస్టెంట్ షేక్ జానీమియా కు ఘన సన్మానం**



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** దీర్ఘకాలం ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా వీడ్కోలు పలికారు.కలెక్టరేట్ లో 2026 ఫిబ్రవరిలో పదవి విరమణ పొందిన నలుగురు ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి శ్రీనివాస రెడ్డి లతో కలిసి హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. పశు సంవర్ధక శాఖ లో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా పని చేసిన వి మల్లేశ్వరి పంచాయతీరాజ్ శాఖకు చెందిన టైపిస్టు షేక్ జానీ మియా సోషల్ వెల్ఫేర్ శాఖలో వంటమనిషిగా పనిచేసిన పి అంజమ్మ, వైద్య ఆరోగ్య శాఖలో కార్యాలయ సబార్డినేట్ గా పనిచేసిన గిరిజ ల పదవి విరమణ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన సిబ్బందిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్డీసి ఎం రాజేశ్వరి జెడ్పీ సీఈఓ దీక్షా రైనా జిల్లా అధికారులు పదవి విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సహజసిద్ధమైన రంగులతో హోళీ సంబరాలు జరుపుకోవాలి

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు.


ప్రత్యేక బృందాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.




**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 03:** హోలీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుభాకాంక్షలు తెలిపుతూ హోలీ పండుగను సాంప్రదాయబద్ధంగా,పరస్పర గౌరవంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. హోళీ వేడుకల సందర్భంగా సహజసిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని,హానికరమైన రసాయనిక రంగులను వాడకూడదని సూచించారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించే విధంగా బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని హెచ్చరించారు.ప్రార్థనా మందిరాలు,ప్రజా ప్రదేశాలు, రహదారులపై వాహనదారులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని తెలిపారు.ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇందుకోసం షీ టీమ్ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ప్రధాన కూడళ్లలో మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిఘా బృందాలను ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు.పండుగ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లకూడదని,చిన్నపిల్లలను అటువంటి ప్రదేశాలకు తీసుకెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో,సురక్షితంగా హోలీ పండుగను జరుపుకొని పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# వృద్ధురాలి అదృశ్యం

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) 70 సంవత్సరాల వృద్ధ మహిళ అదృశ్యమైంది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం గొర్రె కట్టమ్మ, వయస్సు 70 తన కుమారుడైన యాదయ్య వద్ద ఉండేదని గత నెల 24న ఇంటి నుండి బయటికి వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదని వెతికిన ఆచూకీ లభ్యం కాలేదని జిల్లెలగూడ ప్రాంతంలో తిరుగుతున్నట్లు సమాచారమని, ఆచూకీ తెలిసినవారు మీర్పేట్ పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.




# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి




**యాదాద్రి భువనగిరి జిల్లా, మార్చి ౦౨, క్రైమ్ మిర్రర్:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 62 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 37,గ్రామీణాభివృద్ధి శాఖ 7,మున్సిపాలిటీ 5,హౌసింగ్ 4,ఎం.పి.డి.ఓ 2, పంచాయతీ 2,జిల్లా పరిషత్ ,ఎలక్ట్రిసిట్,అటవీ శాఖ ,విద్యశాఖ, ఆర్.టి.సి శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.స్టేట్ ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ,జెడ్పీ సి.ఈ.ఓ శోభ రాణి గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రంగుల పండుగ హోలీని ఆనందంగా జరుపుకుందాం-చట్టాన్ని గౌరవిద్దాం


**నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రాజు.**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** వసంత కాలపు ఆగమనానికి చిహ్నంగా, వచ్చే హోలీ పండుగను ప్రజలందరూ సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు పిలుపునిచ్చారు. పండుగ ముసుగులో నిబంధనలు ఉల్లంఘించే వారిపై, కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ, రచ్చ చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా బహిరంగంగా మద్యం సేవిస్తూ కనిపిస్తే, వారిని అరెస్ట్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పండుగ రోజున యువత బైకులపై, అతివేగంగా ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, దీనిని అరికట్టడానికి మర్రిగూడ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే వాహనాలను సీజ్



చేయడంతో పాటు, భారీ జరిమానాలు విధిస్తామన్నారు. బాటసారులు కానీ, ఇతరుల ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా, వారిపై బలవంతంగా రంగులు చల్లడం, బురద జల్లడం వంటి పనులు చేయకూడదన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హోలీ అనేది విభేదాలను మర్చిపోయే పండుగని, వ్యక్తుల మధ్య మనస్పర్థలు కలిగించేలా ప్రవర్తించినా, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, ఘర్షణలకు దిగినా ఉపేక్షించేది లేదన్నారు. హోలీ ?పండుగ సందర్భంగా, సర్కిల్ పరిధిలోని మర్రిగూడ, నాంపల్లి, చింతపల్లి మండల ప్రజలు లాఅండ్ఆర్డర్ ను ఉల్లంగించవద్దని సూచించారు. పండుగ అంటే సంతోషం పంచుకోవడం, ఇతరులకు ఇబ్బంది కలిగించడం కాదని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా సరే, చట్టరీత్యా కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, శాంతియుత వాతావరణంలో హోలీ జరుపుకోవాలని ఆయన కోరారు..

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.


సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించాలి నేలకొండపల్లి



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం. రాధ సూచించారు. మండలం లోని చెన్నారంలో సోమవారం ప్రకృతి వ్యవసాయం పై క్షేత్ర. స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం రైతులతో ప్రత్యేక సమావేశం ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.... ప్రకృతి వ్యవసాయం ను ప్రోత్సాహిం చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వలన భూమికి జీవ శక్తి పెరుగుతుందని అన్నారు. నీటి నిలువలు, మట్టి నాణ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని అన్నారు. పంటలకు మంచి గదొకి వస్తుందని అన్నాడు. సేంద్రియ వ్యవసాయానికి జీవ ఎరువులు. చర్చి కంపోస్టు, గోమూత్రం, ద్రవ జీవామృతం వివిధ రకాలు వాదాలని ప్రకృతి తెలిపారు. ప్రకృతి వ్య ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించాలి నేలకొండపల్లి ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం. రాధ సూచించారు. మండలం లోని చెన్నారంలో సోమవారం ప్రకృతి వ్యవసాయం పై క్షేత్ర. స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం రైతులతో ప్రత్యేక సమావేశం ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.... ప్రకృతి వ్యవసాయం ను ప్రోత్సాహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వలన భూమికి జీవ శక్తి పెరుగుతుందని అన్నారు. నీటి నిలువలు, మట్టి నాణ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని అన్నారు. పంటలకు మంచి గదొకి వస్తుందని అన్నాడు. సేంద్రియ వ్యవసాయానికి జీవ ఎరువులు. చర్చి కంపోస్టు, గోమూత్రం, ద్రవ జీవామృతం వివిధ రకాలు వాడాలని 8/100 ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని అన్నారు. పంటలకు మంచి గిరాకి వస్తుందని అన్నారు. సేంద్రియ వ్యవసాయానికి జీవ ఎరువులు, వర్మి కంపోస్టు, గోమూత్రం, ద్రవ జీవామృతం వివిధ రకాలు వాడాలని సూచించారు. ప్రతీ గ్రామంలో రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బట్టపోతుల నాగమణి, వ్యవసాయా విస్తీరణాధికారి దుర్గాభవాని, మాజీ చైర్మన్ మానుకొండ శ్రీనివాసరావు, ఆదర్శ రైతులు మంకెన వెంకటేశ్వరరావు. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పోటో రైటప్, 02.ఆర్కేయం. 311 చెన్నారం లో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పిస్తున్న ఏవో రాధ



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన మునగచెట్టి బాలస్వామి సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. గ్రామస్తుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. స్థానిక సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, ద్వారా మృతుని కుటుంబాలకి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, ఉప సర్పంచ్ నిజాముద్దీన్, మాజీ సర్పంచులు దేశం వెంకట్రెడ్డి, వటేపు కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, ఎంపిటిసి మల్లేష్ యాదవ్, విజయ డైరీ చైర్మన్ శ్రీశైలం, వార్డు సభ్యులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## 6, 7 న జాతీయ సదస్సులను జయప్రదం చేయండి

**వివిధ రాష్ట్రాలకు చెందిన 60 మంది ప్రతినిధులు**

**ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్శిటీ వీ.సీ.ప్రతాపరెడ్డి**




క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి: నేలకొండపల్లి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఈనెల 6,7 తేది లలో జరిగే జాతీయ సదస్సు ను జయప్రదం చేయాలని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్.ఆలేటి పరంజ్యోతి కోరారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సోమవారం విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....జాతీయ శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఎకోస్ ఆఫ్ ది పాస్ట్ బీమ్స్ ఆఫ్ లైట్.. ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బీహైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్ అనే అంశం పై జాతీయ సదస్సు' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక కాలేజీ లో తొలిసారిగా పీఎమ్ ఉషా(రూసా) మరియు"తెలంగాణ ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి సదస్సు కు వివిధ యూనివర్శిటీ, కళాశాల పాల్గొననున్నారు

## కామ దహనం కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్థానిక రామాలయం దేవాలయం ముందు కామ దహనం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రత్యేక పూజ నిర్వహించి కామ దహనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, రామాలయ దేవస్థాన అధ్యక్షులు వడ్డేపల్లి రాములు సాగర్, వార్డు మెంబర్లు పందుల యాదగిరి గౌడ్, సూరపల్లి వెంకటేష్, సభావాత్ రఘు, బల్లురి శివ, పట్నం బాలకృష్ణ, కట్ల వనజ భాస్కరాచారి, చిలువేరు రమాదేవి శంకర్, మహమ్మద్ హలీమా యూసుఫ్ ఖాన్, సింగపంగా ప్రశాంతి రమేష్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణం

**ఇసుకకు బదులుగా డస్ట్ వాడుతున్న వైనం**

**నాణ్యత లోపిస్తే భవిష్యత్‌లో కూలిపోయే ప్రమాదం**

**సీపీఎం శాఖ కార్యదర్శి 7వ వారుడ మెంబరు నాగరాజు**



**క్రైమ్ మిర్రర్, మాడ్గులపల్లి ప్రతినిధి:** ప్రభుత్వ ధనాన్ని లూటీ చేస్తూ సదరు కాంట్రాక్టరు భవనాలు నిర్మిస్తూ అధికారులకు మామూళ్లు ఎర చూపుతూ బిల్లులు లేపుకోవడం మండలంలో పరిపాటిగా మారింది. కాగా మండలంలోని ఆగామోత్కూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులను సీపీఎం శాఖ కార్యదర్శి 7 వ వార్డు మెంబరు బంటు నాగరాజు సోమవారం పరిశీలించారు. ఈ క్రమంలో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. సాదారణంగా సిమెంటులో ఇసుక కలిపి పనులు చేస్తారు దీంతో ఏ భవనమైన దృఢంగా, నాణ్యతగా ఉంటుంది కాని ఇక్కడ మాత్రం ఇసుకకు బదులు డస్ట్ వాడడంతో భవనం నాణ్యత లోపించి అనతికాలంలోనే కూలిపోయే ప్రమాదం ఉంటుందని తెలిపారు. సదరు కాంట్రాక్టరు ఇలా నిర్మించడం సరికాదని తెలిపారు. ఇదే విషయమై పంచాయతీరాజ్ ఏఈ తో మాట్లాడితే నాకు ఎలాంటి సమాచారం లేదని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నాణ్యత లేకుండా నిర్మాణాలు చేయడం వల్ల అవి మధ్యలోనే ఆగిపోయాయని, సదరు కాంట్రాక్టరు నాణ్యతతో నిర్మాణాలు చేపట్టకుంటే గ్రామస్తుల సహకారంతో ధర్నా చేస్తామని హెచ్చరించారు. అదే విధంగా పై అధికారులు స్పందించి సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని నాణ్యతతో నిర్మించేలా చూడాలని కోరారు.

# బీవీఆర్ఐటి నర్సాపూర్‌లో శివ్వంపేట జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల పర్యటన



**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 02:** శివ్వంపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 100 మంది విద్యార్థులు, 10 మంది అధ్యాపకులు సోమవారం బి.వి. రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నర్సాపూర్‌ను విద్యా పర్యటన నిమిత్తం సందర్శించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు అన్ని సాంకేతిక సౌకర్యాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు వారిని రెండు బ్యాచ్‌లుగా విభజించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పర్యటన సాయంత్రం 2.30 గంటల వరకు కొనసాగింది. పర్యటనలో భాగంగా విద్యార్థులు విష్ణు క్యానియో, అఖిల భారత సాంకేతిక విద్యామండలి ఐడియా ల్యాబ్, అటల్ టింకరింగ్ ల్యాబ్, ఎలక్ట్రిక్ రైల్ ట్రాక్షన్ అండ్ మెషీన్స్ ల్యాబ్, మెడికల్ సైన్సెస్ ల్యాబ్, ఎక్విప్‌మెంట్ ల్యాబ్, వి ఎల్ ఎస్ ఐ ఆటోమేషన్ ల్యాబ్, అనెకోయిక్ చాంబర్, ఈ ఎస్ అండ్ లాట్ ల్యాబ్, ఆర్ సి ఈ ఎల్ ల్యాబ్, విష్ణు స్పేస్ ల్యాబ్‌లను సందర్శించారు. ఈ ప్రయోగశాలలు ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, అసిస్టివ్ టెక్నాలజీ రంగాలకు సంబంధించిన ఆధునిక సాంకేతికతను విద్యార్థులకు పరిచయం చేశాయి. మధ్యాహ్నం టీ విరామం, భోజన విరామం అనంతరం విద్యార్థులకు క్విజ్, ఫీడ్‌బ్యాక్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పర్యటనను ఈసీఈ, ఈఈఈ, బీఎంఈ, సివిల్ అండ్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతుల పర్యవేక్షణలో సజావుగా నిర్వహించారు. మొత్తం పర్యటన కార్యక్రమ బాధ్యతలను ఈసీఈ విభాగానికి చెందిన డా. ముదాసర్ బాషా సమర్థవంతంగా నిర్వహించారు. విద్యార్థులకు సాంకేతిక ప్రేరణ ఈ విద్యా పర్యటన విద్యార్థుల్లో ఆధునిక సాంకేతిక విద్యపై ఆసక్తిని పెంపొందించిందని అధ్యాపకులు తెలిపారు. బీవీఆర్ఐటి కళాశాలలోని అత్యాధునిక ప్రయోగశాలలు విద్యార్థుల్లో వినూతన ఆలోచనలను రేకెత్తించాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బీవీఆర్ఐటి డైరెక్టర్ డాక్టర్ కె. లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దుబే, అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్మెంట్ హెడ్ బాపి రాజు సంపూర్ణ సహకారం అందిస్తూ, విద్యార్థుల సందర్శనను పర్యవేక్షించారు.

# కబీర్ నగర్ వాసుల చిరకాల స్వప్నం, నాళా స్లాబ్ పూర్తి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు**

**కూకట్ పల్లి, మార్చి 02 (క్రైమ్ మిర్రర్) :** ఉమ్మడి మూసాపేట్ డివిజన్ కబీర్ నగర్, అవంతి నగర్ తోట లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కబీర్ నగర్ నాళా స్లాబ్, అవంతి నగర్ తోట కమ్యూనిటీ హాల్ లో నిర్మితమైన షెడ్ ను పరిశీలించారు. కబీర్ నగర్ వాసుల చిరకాల స్వప్నం, నాళా స్లాబ్ పూర్తవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా అవంతి నగర్ తోట కమ్యూనిటీ హాల్ నందు పలు కార్యక్రమాలకు ఉపయోగ పడే విధంగా షెడ్ నిర్మాణం చేపట్టి నందుకు కాలనీ వాసులు హర్షాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, నాగుల సత్యం, కబీర్ నగర్ అధ్యక్షులు జోసెఫ్, మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బోడ శ్రీనివాస్, సత్యనారాయణ, తుకారాం, ధర్మయ్య, నర్సింహా గౌడ్, శశి, అశ్విన్, జనార్ధన్, అశోక్, దినేష్, శేఖర్, రాజు, వేణు, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 3-3-2026


# బివిఆర్ఐటిలో "హెచ్.ఆర్ మీట్" కు విశేష స్పందన







**జాతీయ స్థాయి నియామక అవకాశాలు**

**ప్రముఖ సంస్థల నియామక ప్రక్రియలో పాల్గొన్న విద్యార్థులు**

**బాజా అసెస్‌మెంట్ టెస్ట్‌లో యువ ఇంజనీర్ల ప్రతిభ**

**పరిశ్రమల--విద్యార్థుల మధ్య బలమైన అనుసంధానం**

**ఉద్యోగావకాశాలకు వేదికగా బాజా సే ఇండియాటెక్నికల్**

**ఆటోమోటివ్ రంగానికి సిద్ధమైన ప్రతిభావంతులు**

**విద్యార్థులకు కెరీర్ దిశానిర్దేశం చేసిన హెచ్ ఆర్ మీట్**

**బాజా సే ఇండియాతో ఉపాధి అవకాశాలకు మార్గం**

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 02:** నర్సాపూర్‌లోని బి.వి. రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రాంగణంలో ఫిబ్రవరి 25 నుంచి మార్చి 3, 2026 వరకు నిర్వహించిన ఎమ్ బాజా సే ఇండియా 2026 పోటీలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ పోటీలలో ఐదవ రోజు నిర్వహించిన హెచ్ ఆర్ మీట్ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా వచ్చిన ప్రతిభావంతులైన యువ ఇంజనీర్లతో పరిశ్రమల మధ్య నేరుగా అనుసంధానం ఏర్పడింది. ప్రముఖ సంస్థలు అయిన జేకే టైర్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,టీవీఎస్ మోటార్ కంపెనీ, ఓరక్ సంస్థలు నియామక ప్రక్రియలో పాల్గొని విద్యార్థులతో ఇంటర్వ్యూలు నిర్వహించాయి.ఎమ్ బాజా సే ఇండియా లో పాల్గొన్న ప్రతి విద్యార్థి బాజా అసెస్‌మెంట్ టెస్ట్ అనే సమగ్ర పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షలో సాంకేతిక పునాది అంశాలతో పాటు సైకోమెట్రిక్, ఆప్టిట్యూడ్ ఆధారిత ప్రశ్నలు ఉండి, విద్యార్థుల ఇంజనీరింగ్ నైపుణ్యాలు మరియు వృత్తిపరమైన సిద్ధతను అంచనా వేశారు. బ్యాట్ లో ప్రతిభ చూపిన విద్యార్థులను సంస్థలు షార్ట్‌లిస్ట్ చేసి, ఆన్‌లైన్ అంచనాలు, గ్రూప్ డిస్కషన్లు, సాంకేతిక మరియు హెచ్ ఆర్ ఇంటర్వ్యూలకు ఆహ్వానించాయి.ఈ హెచ్ ఆర్ మీట్ ద్వారా పరిశ్రమలకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిద్ధమైన ప్రతిభావంతులైన అభ్యర్థులు లభించారని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు కేవలం ఉద్యోగ అవకాశాలకే కాకుండా, నేరుగా పరిశ్రమలో స్థిరపడే అవకాశాన్ని పొందుతున్నారని ఎమ్ బాజా సే ఇండియా జాయింట్ కన్వీనర్ డాక్టర్ మురళీకృష్ణ పేర్కొన్నారు. బాజా సే ఇండియాలో పాల్గొన్న విద్యార్థులకు ప్రముఖ ఆటోమోటివ్ మరియు తయారీ సంస్థలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే పాల్గొన్నారు. అలాగే బాజా సే ఇండియా భారతదేశ సలహాదారుగా డాక్టర్ కె.సి. వోరా హాజరయ్యారు.



## ఎంజేపీటీలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

**చౌటుప్పల్,మార్చి 2, క్రైమ్ మిర్రర్:** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు అని ఎంజేపీటీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి శిరీషఅన్నారు.సోమవారం చౌటుప్పల్ మండలం,తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ పాఠశాల, కళాశాలలో మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఏటిపి షబానా బేగం ,ఉపాధ్యాయులతో కలసి ప్రిన్సిపాల్ బి శిరీష ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసశీ నిరంతరం పోరాడుతూ శాసనసభ్యులుగా, శాసనసభ స్పీకర్ గా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి...

### మున్సిపల్ కౌన్సిలర్ రాజేష్ కుమార్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టిక పదార్థాలను చిన్నారుల తల్లిదండ్రులు, గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ సూచించారు. సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి రాజేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు చిన్నారుల తల్లులకు పౌష్టిక ఆహారంతో పాటు గుడ్లు, పాలు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం టీచర్ ఫాతిమా, సిబ్బంది మున్సిపల్ కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంతియాజ్ ఖాన్, మల్లికార్జున్,శివ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఏఐతో పోటీపడాలి

### ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి

### సంస్కృతి పాఠశాలలో ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శన




**కుత్బుల్లాపూర్, మార్చి 02 (క్రైమ్ మిర్రర్) :** రానున్న కాలం కృత్రిమ మేధా ( ఏ ఐ ) దేనని విద్యార్థులు ఏఐ తో పోటీపడేలా తయారవ్వాలని తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం(ట్రస్మా) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె. రామేశ్వర్ రెడ్డి అన్నారు. జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప లోని సంస్కృతి పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన నమూనాలను, వర్కింగ్ మోడల్స్ ను, భౌతిక, రసాయన శాస్త్ర ప్రయోగాలను తిలకించారు. విద్యార్థులు రూపొందించిన వర్కింగ్ మోడళ్లు ఎంతగానో ఆకట్టుకున్నాయని రామేశ్వర్ రెడ్డి అభినందించారు. ప్రస్తుత కాలంలో ఏఐ ప్రాచుర్యంలోకి వస్తున్న తరుణంలో పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు ఎంతో వినూత్నంగా ఆలోచించి ప్రాజెక్టులను రూపొందించడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థులు నిర్వహించిన బ్లడ్ గ్రూప్ పరీక్షలలో ఆయన పాల్గొని రక్త పరీక్షలు చేయించుకున్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు సుమారు 60 మందికి విద్యార్థులు బ్లడ్ గ్రూపు పరీక్షలను చేసి వారి వారి గ్రూప్ లను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజు, ట్రస్మా మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు ఆంజనేయులు, ట్రాపసా గ్రేటర్ కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిహెచ్ నరసింహులు గౌడ్, సురభి విద్యాలయం కరస్పాండెంట్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై వ్యవసాయ పరికరాలు సద్వినియోగం చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు



**చౌటుప్పల్.మార్చి 02, క్రైమ్ మిర్రర్:** వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పరికరాలను రాయితీ ద్వారా అందిస్తుంది..అందులో భాగంగా చౌటుప్పల్ మండలంలో 2 గడ్డి కట్టే యంత్రాలు 1 జనరల్ కేటగిరీ,1 ఎస్సీ కేటగిరి,అలాగే 5 రోటవేటర్లు 3 జనరల్ కేటగిరీ ,2ఎస్సీ కేటగిరీ అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు... అర్హత గల రైతులు ఈనెల 5వ తేదీ గురువారం లోపు మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు తెలియచేశారు.



# ఆల్విన్ కాలనీ డివిజన్ లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి

### ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ ఆదేశాల మేరకు సమస్యను పరిష్కరించన యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్

**కూకట్ పల్లి, మార్చి 02 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పీజేఆర్ నగర్ ఫేస్ 2 కాలనీలో డ్రైనేజీ పొంగి సమస్యగా ఉందని కాలనీ ప్రజలు శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ ని డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని కలిసి సమస్యను వివరించారు. ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ ఆదేశాల మేరకు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కాలనీలో పర్యటించి ఎయిర్ టెక్ యంత్రంతో డ్రైనేజీ లైన్ ను దగ్గరుండి క్లియర్ చేయించి సమస్యను పరిష్కరించారు. అదేవిధంగా కాలనీ లో ఉన్న చిన్న డ్రైనేజీ లైన్ తో సమస్య ఏర్పడుతుందని, నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణం కొరకు ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లి నూతన డ్రైనేజీ లైన్ మంజూరు చేయిస్తామని యువనేత కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.




# గూడెం ప్రజలకు పల్లె వెలుగు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్సీ

### బస్ సౌకర్యం కల్పించిన ఎమ్మెల్సీ సత్యం

### కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం మండలం లింగవారి గూడెం గ్రామానికి గత కొన్ని నెలల నుండి బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం దృష్టికి గ్రామస్థులు తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్సీ వెంటనే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించారు. సోమవారం రోజు బస్సు సౌకర్యాలు కమ్యూనిస్టు నాయకులతో గ్రామస్థులతో కలిసి పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా మునుగోడు నుండి లింగవారిగూడెం వరకు ఎమ్మెల్సీ బస్సులో ప్రయాణం చేశారు.. కొంపెల్లి పాఠశాలకు వెళ్లే విద్యార్థులు మాకు ఉదయం బస్సు లేక అనేక ఇబ్బందులు పడ్డామని బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా మాకు పాఠశాలకు వెళ్లడానికి ఇబ్బందుల లేకుండా చేశారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లింగవారిగూడెం గ్రామస్తులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఆర్టిసి డిఎం ను శాలువాలతో ఘనంగా సన్మానించారు..తదనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## అధికారికంగా దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** శాసన సభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించారు. కలెక్టరేట్ సమావేశ మంది రంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో శాసన సభ స్పీకర్ గా శ్రీపాదరావు అందించిన సేవలను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమం లో ఎస్డీసి ఎం. రాజేశ్వరి జెడ్పి సిఇఓ దీక్షా రైనా జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ప్రారంభించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని లింగవారి గూడెంకు బస్సు సౌకర్యం లేదని సిపిఐ నాయకులు పల్లె శేఖర్ రెడ్డి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం దృష్టికి తీసుకల్లగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం వెంటనే ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకవెల్లగ ఆర్టీసీ అధికారులు నల్గొండ నుండి వయా లింగవారి గూడెం చౌటుప్పల్ వరకు బస్సును వేయడం జరిగింది.ఈ బస్సు ను లింగవారి గూడెం లో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రారంభించి ఆ బస్సు లో ఒక సాధారణ వ్యక్తి గా టికెట్ తీసుకొని ప్రయాణం చేశారు. బస్సు మంజూరు చేసినందుకు నెల్లికంటి సత్యం కు, ఆర్టీసీ అధికారులకు ఆ గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ డిపో మేనేజర్ రమణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, తీర్పారి వెంకటేశ్వర్లు, గురిజే రామచంద్రం, బోల్గురి నరసింహ, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, మాజీ జడ్పీటీసీ గోసుకొండ లింగయ్య, బిఆర్ఎస్ నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కత్తుల లక్ష్మయ్య,గ్రామ సర్పంచ్ కత్తుల జ్యోతి వాసు, ఆయా గ్రామాల సర్పంచులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# స్మార్ట్ కిడ్జ్ లో ఆనందోత్సవాలతో హోలీ సంబురాలు





**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం ముందస్తు హోలీ సంబరాలు ఆనందోత్సవాలతో జరిగాయి. పాఠశాలలోని వివిధ తరగతుల విద్యార్థులు ఒకరికొకరు సాంప్రదాయ రంగులు పూసుకొని రంగుల పండుగ లో ఎంజాయ్ చేశారు. తరతరాలుగా వస్తున్న హోలీ రంగుల వేడుకలలో చిన్నారులు పాఠశాలలో ఈ సంవత్సరం కూడా సంప్రదాయాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి మన భారతీయుల సంస్కృతి సాంప్రదాయాలలో రంగుల కేళి హోలీ పర్వదినానికి ప్రత్యేక స్థానం ఉందని తెలియజేశారు. అలనాడు బృందావనంలో శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి రంగుల సంబరాలు నిర్వహించిన సాంప్రదాయాన్ని ప్రతి ఏటా సాంప్రదాయంగా జరుపుకుంటున్నారు అని తెలిపారు. ఈ హోలీ సంబరాల లో రసాయనిక రంగులను వాడడం ఆరోగ్యానికి హానికరమని, అందుకే సాంప్రదాయ మరియు సహజ రంగులను హోలీ వేడుకలలో ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## యుద్ధాలు వద్దు శాంతి కావాలి

### అఖిల భారత పీఠాధిపతుల సమాఖ్య అధ్యక్షులు కార్డినల్ పూల అంతోని



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** కరుణగిరి మహోత్సవాల సందర్భముగా ఖమ్మం కరుణగిరి యందు బిషప్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని ప్రసంగించిన పూల అంతోని కార్డినలు. ఇప్పుడు ప్రపంచానికి యుద్ధాలు వద్దని శాంతి కావాలని ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో ఏసుప్రభు బోధించిన శాంతి మార్గంలో ప్రయాణించాలని మనకోసం ప్రాణాలు అర్పించిన ఏసుప్రభు యొక్క సహనం సంతోషము సఖ్యత అలవర్చుకొని ప్రజలు విభేదాలు మరిచి జీవించాలని తెలియజేసే వారి కోసము ప్రార్థించినారు. అంతకు ముందుగా విద్యార్థుల కోసం వసతి గృహం శంకుస్థాపన చేసినారు.అనంతరము నాయుడుపేట నుండి కరుణిగిరి వరకు వాహన ర్యాలీ కోలాటం డప్పు లు తో ఊరేగింపుగా వారిని పవిత్ర కరుణగిరి పుణ్యక్షేత్రానికి తోడుకొని వచ్చినారు. వీరి వెంట వికారి జనరల్ శౌరి ఫైనాన్స్ అడ్మినిస్ట్రేటర్ ఐజాక్ కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ జార్నేసు ఫాదర్ జయరాజ్ వివిధ సంస్థల ఫాదర్ లు సిస్టర్లు సుపీరియర్లు బ్రదర్లు సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.వీరికి ఖమ్మం పీఠము తరఫున సన్మానము చేసినారు.(అనంతరము కోలాటం పోటీలు జరిగినయి వీరందరికీ బహుమతులు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపి రామ సహాయము రఘు రామ్ రెడ్డి పాల్గొని ప్రసంగించిన క్రిస్టయన్ ల కు అభ్యుద్ధి కోసం ప్రయత్నిస్థాను అని చెప్పారు.ఎదులాపురం మున్సిపల్ చైర్మన్ పి అనిత పాల్గొన్నారు.కూడా వీరితోపాటు ప్రభుత్వ ప్రైవేటు అధికారులు పాల్గొన్నారు.

## పాడె మోసిన ఎమ్మెల్యే బీఎల్ఆర్... కార్యకర్తకు కడసారి నివాళి

### రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ కార్యకర్త మధుసూదన్ మృతి -- తుంగపాడు గ్రామంలో విషాదం







**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 2:** మిర్యాలగూడ మండల పరిధిలోని తుంగపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పగడాల మధుసూదన్ (36) ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం... ఆదివారం రాత్రి ఇంటి సామాన్లు తీసుకువచ్చేందుకు మధుసూదన్ తన బైక్‌పై బయలుదేరాడు. తుంగపహాడ్ సమీపంలోని కోదాడ..జడ్చర్ల జాతీయ రహదారి యూటర్న్ వద్ద మూలమలుపు తిరుగుతుండగా త్రిపురారం వైపు నుంచి మిర్యాలగూడ దిశగా వస్తున్న కారు బైక్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు.వెంటనే స్థానికులు మధుసూదన్‌ను మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా సోమవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయాడు.మధుసూదన్ మండల కాంగ్రెస్ నాయకుడు మచ్చ వెంకన్న ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేశాడు. గ్రామస్థులతో సన్నిహితంగా మెలుగుతూ సేవా కార్యక్రమాల్లోనూ ముందుండేవాడు. అతని ఆకస్మిక మరణం పార్టీ శ్రేణులను తీవ్ర విషాదంలో ముంచింది.

**పాడె మోసి నివాళులర్పించిన ఎమ్మెల్యే**

మరణ వార్త తెలిసిన వెంటనే మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే మధుసూదన్ పాడెను స్వయంగా మోసి కడసారి నివాళులర్పించారు. ప్రజా ప్రతినిధిగా మాత్రమే కాకుండా కుటుంబ సభ్యుడిలా వ్యవహరించడం అక్కడున్న వారిని కదిలించింది.కుటుంబానికి అండగా ఉంటామని, అన్ని విధాలుగా సహాయం అందిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.మధుసూదన్ అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. తుంగపాడు గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది.

## పేదల జీవన ప్రమాణాలు మెరుగు పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : చిగురింత పారిజాత నర్సింహారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని నాదర్ గుల్ డివిజన్ లో గల అంబేద్కర్ నగర్ లో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుడి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాలు మెరుగు పరచడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులు అయిన ప్రతి ఒకరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను విస్మరించిందని పేదలకు ఇళ్లను ఇవ్వలేక పోయిందని, మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రజలకు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, నాయకులు పేతుళ్ల ఆనంద్ రెడ్డి, బంగారి అశోక్, మర్రి లింగా రెడ్డి, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భీమిడి మోహన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం : చెన్నగొని అంజయ్య



**చౌటుప్పల్,మార్చ్ 02, క్రైమ్ మిర్రర్:** స్వర్గీయ భీమిరెడ్డి మోహన్ రెడ్డి పార్టీకి, ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని సింగిల్ విండో మాజీ చైర్మన్ చెన్నగొని అంజయ్య అన్నారు. సోమవారం స్వర్గీయ భీమిరెడ్డి మోహన్ రెడ్డి 29వ వర్ధంతి వేడుకలను సైదాబాద్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. భీమిరెడ్డి మోహన్ రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వర్గీయ భీమిరెడ్డి మోహన్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. వారి ఆశయాలను నెరవేరుస్తూ వారి అడుగుజాడల్లో నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండు మల్కాపురం మాజీ పిఏసిఎస్ చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి, భీమిడి ఇందిరా మోహన్ రెడ్డి, కంది లక్ష్మారెడ్డి, మంచి కంటి భాస్కర్ గుప్తా, భీమిడి జీవన్ రెడ్డి, భీమిడి వెంకటరెడ్డి, భీమిడి మల్లారెడ్డి, భీమిడి ప్రభాకర్ రెడ్డి, భీమిడి మాధవరెడ్డి, భీమిడి మహేందర్ రెడ్డి, భీమిడి గోవర్ధన్ రెడ్డి, భీమిడి బుచ్చిరెడ్డి, భీమిడి రామిరెడ్డి, భీమిడి మోహన్ రెడ్డి, భీమిడి సురేందర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## విద్యార్థులకు మానసిక ఆరోగ్యం అవసరం: జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య

### 'టెలిమానస్' గోడప్రతుల ఆవిష్కరణ

### పరీక్షల ఒత్తిడి వీడండి.. 14416 నంబర్‌కు కాల్ చేయండి

**మంచిర్యాల, మార్చి 02 (క్రైమ్ మిర్రర్) :** విద్యార్థులు చదువుతో పాటు మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించాలని, ఒత్తిడి లేని వాతావరణంలో పరీక్షలు రాయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య పిలుపునిచ్చారు. సోమవారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అనిత , ఇతర అధికారులతో కలిసి 'టెలిమానస్' కార్యక్రమ గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల్లో మానసిక పరివర్తన కలుగజేయడం, పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా చూడటం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు పౌష్టికాహారాన్ని, సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.మానసిక ఒత్తిడికి గురవుతున్నా, పరీక్షలంటే భయం వేస్తున్నా విద్యార్థులు 14416 అనే టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.ఈ నంబర్ ద్వారా ప్రత్యేక వైద్య నిపుణులు ఉచితంగా కౌన్సిలింగ్, ఆరోగ్య సేవలు అందిస్తారని వివరించారు.

జిల్లాలోని 8 ఆర్.బి.ఎస్.కె బృందాల ద్వారా అన్ని పాఠశాలలు, పరీక్షా కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఏ. ప్రసాద్, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓ లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, సంపత్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, జిల్లాలోని ఆర్.బి.ఎస్.కె వైద్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు హోలీ శుభాకాంక్షలు

### హోలీ అందరి జీవితాలలో కొత్త కాంతులు నింపాలి...

### ఎంజేపీటీ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ బి. శిరీష



**చౌటుప్పల్,మార్చి02, క్రైమ్ మిర్రర్:** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ హోలీ పండుగ అని...ఎంజేపీటీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి శిరీష అన్నారు. నేడు హోలీ పండుగను పురస్కరించుకొని... రంగుల పండుగ హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు,సంబరాలు, కొత్త రంగులు నింపాలని, అందరి కుటుంబాలు ఆనందోత్సవాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు. అలాగే ఈ వసంతకాలపు పండుగ మీ జీవితాల్లో ఆనందం, జ్ఞానం, విజయంతో పాటు సరికొత్త రంగులు నింపాలని ఆశిస్తున్నానన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండేందుకు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ వెలుగునివ్వాలని కోరుకుంటున్నానని తెలిపారు. విద్యార్థులు చదువుల్లో సరికొత్తపు విజయపు రంగులను అందుకోవాలని ఆకాంక్షించారు.హోలీ పండుగ సమైక్యతకు అద్దం పడుతుందని ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అధికారం ఉన్నా లేకున్నా అభివృద్ధి నా లక్ష్యం

## అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 58వ డివిజన్ ప్రశాంతి హిల్స్, నంది హిల్స్ ప్రాంతంలో జిహెచ్ఎంసి కోటి రూపాయల వ్యయం తో చేపట్టిన అభివృద్ధి పనులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యేని కాలనీవాసులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతు ఇట్టి ప్రాంతాలను జిహెచ్ఎంసిలో విలీనం చేశామని, డివిజన్ల సంఖ్యను 150కు పెంచామని చెప్పుకొని చేతులు దులుపుకోవడం సరిపోదని,పక్కా ప్రణాళికతో స్పష్టమైన దిశానిర్దేశాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని, జిహెచ్ఎంసిలో అందిస్తున్న అన్ని సదుపాయాలు విలీనం చేసిన కార్పొరేషన్ ప్రాంతాలకు కూడా సమానంగా అందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని ప్రతి ప్రాంతంలో శుద్ధమైన త్రాగునీటిని సమృద్ధిగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అలాగే కనీస మౌలిక సదుపాయాలు అన్ని ప్రాంతాల్లో సమానంగా ఏర్పాటు అయ్యేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో వసూలు చేస్తున్న విధంగానే విలీనం చేసిన మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతాల్లో కూడా ఇంటి పన్నులు విధించాలన్నప్పుడు, అదే స్థాయిలో మౌలిక సదుపాయాలు కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం మాజీ కార్పొరేటర్, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్





**చౌటుప్పల్, మార్చి 02,క్రైమ్ మిర్రర్:** ప్రజలంతా హోలీ పండుగను సహజ సిద్ధమైన రంగులతో ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమాణాలను పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా నిర్వహించుకోవాలని చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ తెలిపారు. హోలీ పండుగను పురస్కరించుకొని ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. రసాయన రంగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు. యువత హోలీ పండుగ అనంతరం చెరువులో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. అలాగే వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి మానుకోవాలని కోరారు. గుర్తుతెలియని వారిపై, ప్రయాణికులపై రంగులు చల్లి వారిని ఇబ్బంది పెట్టవద్దని సిఐ మన్మథకుమార్ సూచించారు.

## హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

### చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్



**చౌటుప్పల్,మార్చి 02, క్రైమ్ మిర్రర్:** ప్రజలు హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హోలీ పండుగను పురస్కరించుకొని మున్సిపాలిటీ పట్టణ, గ్రామ, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ చోటుచేసుకోకుండా సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.ముఖ్యంగా పట్టణ ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు.యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతిని తెలియజేయాలని సూచించారు. గుర్తు తెలియని వారిపై, ప్రయాణాలు చేస్తున్న వారిపై రంగులు చల్లవద్దని సూచిస్తూ సుర్వి నరసింహ గౌడ్ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు

### హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### అల్లందేవి చెరువు సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్



సంస్థాన్ నారాయణపురం, మార్చి 02(క్రైమ్ మిర్రర్ ): ప్రజలంతా హోలీ పండుగను సహజసిద్ధమైన రంగులతో, ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమాణాలు పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా నిర్వహించుకోవాలని అల్లం దేవి చెరువు సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ అన్నారు.నేడు హోలీ పండుగను పురస్కరించుకొని ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సంతోషాల నడుమ నిర్వహించుకోవాలని సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ కోరారు.ముఖ్యంగా ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని వారు పేర్కొన్నారు. హోలీ పండుగను సహజసిద్ధమైన రంగులతో ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమాణాలను పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలన్నారు.యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతిని తెలియజేయాలని సూచించారు.యువత కూడా అన్ని జాగ్రత్తలు పాటించాలని,సోదర భావంతో హోలీ పండుగను జరుపుకోవాలని తెలిపారు.గుర్తు తెలియని వారిపై, ప్రయాణికులపై రంగులు చల్లవద్దని సూచిస్తూ, సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కల్వకుర్తి పుర అభివృద్ధికి సహకరించండి..

### మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ ను కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ కోరారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కౌన్సిలర్ లతో కలిసి పూల బొకే ఇచ్చి ఘనంగా కలెక్టర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా కల్వకుర్తిలో నెలకొన్న సమస్యలపై విన్నవించారు. అదే విధంగా ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణ సముదాయలను పెంచాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ మబ్బు రామరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, చిన్న, నాయకులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి, గణేష్, మబ్బు సాయిలు, రావుల కేశవులు, పంబళ్ల కుమార్, బంగారి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, ఏనుగొండ నరేందర్, కృష్ణ, శ్రీను, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం విట్టలపూర్ గ్రామంలో పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వారి నిధులు ఎస్డిఎఫ్ నుంచి విట్టలపూర్ నుంచి మైసమ్మ దగరికి వ్యవసాయ పొలాలకు వెళ్లే మట్టిరోడు చౌడపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ ఎంపిడిఓతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వితలాపూర్ నుంచి మైసమ్మ వరకు రోడ్డు ఆధ్వర్యంలో ఉందని గౌరవ ఎమ్మెల్యే దృష్టికి మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ స్థానిక సర్పంచ్ పండగ చెనయ్య తీసుకెళ్లడంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించి వారి యొక్క ఎమ్మెల్యే నిధులనుంచి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.అట్టి పనులకు మండల ఎంపీడీఓ మండల అధ్యక్షులు ఆశోక్ కుమార్,ఏఈ శివ గౌడ్,స్థానిక సర్పంచ్ చేనయ్య ఉప సర్పంచ్ సున్నాల యాదమ్మ,గ్రామ పంచాయితీ కార్యదర్శి గోపాల్ కలిసి మట్టి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ కార్యకరంలో స్థానిక నాయకులు షరీఫ్,సురేష్,బాలరాజ్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి

**చౌటుప్పల్. మార్చి 02. క్రైమ్ మిర్రర్:** ప్రజలంతా హోలీ పండుగను సహజసిద్ధమైన రంగులతో, ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమాణాలు పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా నిర్వహించుకోవాలని ఏడవ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.నేడు హోలీ పండుగను పురస్కరించుకొని ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సంతోషాల నడుమ నిర్వహించుకోవాలని కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి కోరారు.ముఖ్యంగా ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని వారు పేర్కొన్నారు. హోలీ పండుగను సహజసిద్ధమైన రంగులతో ఇతరుల అంగీకారంతో భద్రత ప్రమాణాలను పాటిస్తూ ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలన్నారు.యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతిని తెలియజేయాలని సూచించారు.యువత కూడా అన్ని జాగ్రత్తలు పాటించాలని,సోదర భావంతో హోలీ పండుగను జరుపుకోవాలని తెలిపారు.గుర్తు తెలియని వారిపై, ప్రయాణికులపై రంగులు చల్లవద్దని సూచిస్తూ, కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

### చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్,మార్చి 02,క్రైమ్ మిర్రర్ :** ప్రజలు హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హోలీ పండుగను పురస్కరించుకొని పట్టణ ప్రజలకు మున్సిపాలిటీ పాలకవర్గం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ చోటుచేసుకోకుండా సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.ముఖ్యంగా పట్టణ ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు.యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు.ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతిని తెలియజేయాలని సూచించారు. గుర్తు తెలియని వారిపై, ప్రయాణాలు చేస్తున్న వారిపై రంగులు చల్లవద్దని సూచిస్తూ, పుర చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

### అదనపు కలెక్టర్ భాస్కరరావు



**యాదాద్రి జిల్లా, మార్చి 02, క్రైమ్ మిర్రర్ :** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ల శ్రీపాద రావు అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావులతో కలసి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసశీ నిరంతరం పోరాడుతూ శాసనసభ్యులుగా, శాసనసభ స్పీకర్ గా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు.ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి,జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ,జిల్లా గ్రామీనాభివృద్ది అధికారి నాగిరెడ్డి,ఏ. ఓ అంజిరెడ్డి, కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాలను సాధించాలి





### గ్రీన్ గ్రోవ్ లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం...

### ధారావత్ సూర్యం, జితేందర్ రెడ్డి

### పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి

### పాఠశాల డైరెక్టర్ లక్ష్మి

**చౌటుప్పల్, మార్చి 2, క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులు రానున్న వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం గ్రీన్ గ్రోవ్ స్కూల్స్‌లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమమును ఉత్సాహ భరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్బిఐ ఎస్సీ, ఎస్టీ అధ్యక్షులు దారావత్ సూర్యం, తెలంగాణ టీవీ కేబుల్ జేఏసీ ప్రెసిడెంట్ జితేందర్ రెడ్డి లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ బండి వీణ అనీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథులు ధారావత్ సూర్యం, జితేందర్ రెడ్డి లు మాట్లాడుతూ... విద్యార్థులకు త్వరలో 10వ తరగతి పరీక్షలు జరగనున్నందువల్ల ఎంతో మక్కువతో ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు.పాఠశాల ఎల్లప్పుడూ వారి విజయాలను గర్వంగా స్వాగతిస్తుందని పేర్కొన్నారు. కష్టపడితే అసాధ్యం అనేది లేదని,పట్టుదలతో లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. యువత భవిష్యత్తు దేశ భవిష్యత్తు అని, నైతిక విలువలు పాటిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. వేదికను ఆకర్షణీయంగా అలంకరించి సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు, పాటలు వంటి ప్రదర్శనలతో సందడిగా విద్యార్థులు నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలలో తమ అనుభవాలు గురువులతో గడిపిన క్షణాలను గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పరీక్షలలో రాణించాలని ఆశీర్వదించారు. చివరగా విద్యార్థులు తమ గురువులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ భావోద్వేగ క్షణాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ లక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





## శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షునిగా–చిలువేరు శంకర్

### ప్రధాన కార్యదర్శి–చిలువేరు సాయిబాబా

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షునిగా: చిలువేరు శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు చిలుగారి శంకర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కుమ్మరి బాంధు మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు, దేవాలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రధాన కార్యదర్శి: చిలువేరు సాయిబాబా ఉపాధ్యక్షులుగా: చిలువేరు రమేష్ కోశాధికారిగా: శెట్టి శివకుమార్ సహాయ కార్యదర్శులు: చిలువేరు రమేష్ (వీరేశం) చిలువేరు గణేష్ ప్రచార కార్యదర్శిగా: చిలువేరు మురళి సభ్యులుగా: చిలువేరు భూపాల్, చిలువేరు రమేష్, ఓరుగంటి లింగస్వామి, బొడ్డుపల్లి గణేష్, బొడ్డుపల్లి శివకుమార్, చిలువేరు శంకర్, చిలువేరు శివకుమార్, చిలువేరు శివలింగం, చిలువేరు మణి తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

## మిర్యాలగూడలో అంతరిక్ష గెలాక్సీ షో

### శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో విద్యార్థులకు విశేష అనుభూతి





**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 2:** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్లో సోమవారం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 'అంతరిక్ష గెలాక్సీ షో'ను నిర్వహించారు. ఇన్ఫినిటీ ఆర్ట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శన విద్యార్థుల్లో ఆసక్తిని రేకెత్తించింది. అంతరిక్షంలోని గ్రహాలు, ఉపగ్రహాలు ఎలా పరిభ్రమిస్తాయో ప్రత్యక్ష నమూనాల ద్వారా చూపించారు. అలాగే మానవ జీవన పరిణామ సిద్ధాంతాన్ని క్రమానుగత దృశ్య రూపంలో ఆవిష్కరించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. విజ్ఞానంతో పాటు వినోదాన్ని కలగలిపిన ఈ గెలాక్సీ షో చిన్నారులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అంతరిక్ష రహస్యాలపై విస్తృత అవగాహన పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెన్నూరు రవికుమార్ తెలిపారు. ఇలాంటి శాస్త్రీయ ప్రదర్శనలు పిల్లల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంచుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఇన్ఫినిటీ సభ్యుడు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోపై కలెక్టర్‌కు ఫిర్యాదు

### గ్రీవెన్స్‌లో మొరపెట్టుకున్న బాధితులు.

**కోదాడ మార్చి 02 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ తన బాధ్యతలను విస్మరిస్తున్నారని, తమకు న్యాయం చేయడంలో జాప్యం చేస్తున్నారని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన మల్లు భిక్షా రెడ్డి రెడ్డి కుటుంబ సభ్యులు ఆరోపించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ డే (ప్రజావాణి) కార్యక్రమంలో వారు కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. తమ వారసత్వ భూమిని ఇతరులు ఆక్రమించుకున్నారని, దీనిపై గతంలోనే కలెక్టర్ ఆదేశించినా ఆర్డీవో స్పందించడం లేదని వారు వాపోయారు. వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించి నెలలు గడుస్తున్నా, ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని, పైగా తమను ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ భూమి తమకు ఇప్పించి న్యాయం చేయవలసిందిగా కలెక్టర్ ను కోరారు.




## పటాన్‌చెరులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 02: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో ఆర్యవైశ్య మహిళల సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు మరియు నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ సతీమణి అడ్వకేట్ మాద్రి మానస (తన్విశ్రీ) ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం మానస గారు మాట్లాడుతూ... సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, విద్య, ఉపాధి, స్వయం సాధన ద్వారా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కుటుంబ స్థాయి నుంచి దేశ స్థాయి వరకు మహిళల నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసం, సంకల్పం ఉంటే మహిళలు ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని అన్నారు. మహిళల సాధికారతే సమాజ పురోగతికి మూలాధారమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గూడెం యాదమ్మ, గూడెం కల్పన, హారిక, స్వప్న తదితరులు పాల్గొనగా, ఆర్యవైశ్య మహిళల సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# ప్రభుత్వ భూములపై కబ్జాలు తొలగించాలి

### అవంతిపురం, గూడూరు శివారుల్లో సర్వే నిర్వహించాలని దళిత సంఘాల డిమాండ్



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 02:** మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం, గూడూరు గ్రామ శివారుల్లో ఉన్న ప్రభుత్వ భూములను కబ్జాల చెర నుంచి విముక్తి చేయాలని దళిత సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్‌కు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, ఎస్సీ--ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మిర్యాలగూడ అధ్యక్షుడు మాడుగుల శ్రీను మాట్లాడుతూ ఆలగడప రెవెన్యూ పరిధిలోని అవంతిపురం గ్రామ శివారులో సర్వే నెం. 88లో 4.30 ఎకరాల ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన ఉప్పుతల మహేష్ ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అతని తండ్రి ఉప్పుతల నాగేశ్వరరావు మరో 0–30 గుంటల భూమిని కబ్జా చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గూడూరు శివారులో సర్వే నెం. 629లో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి చిమట మదార్ ఆక్రమించి సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కొందరు నాయకుల అండదండలతో, అధికారులను ప్రభావితం చేస్తూ భూములను దర్జాగా వినియోగిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత భూములపై సమగ్ర సర్వే నిర్వహించి కబ్జాలు తొలగించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని కోరారు. అనంతరం ఆ భూములను ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి లేదా నిరుపేదలకు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు మొండికత్తి లింగయ్య, కుల వివక్ష పోరాట సమితి రాష్ట్ర నాయకుడు రెమడాల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.